బిట్ బ్యాంక్

# 27 నుంచి ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

క్రైంబ్యూరో, నమస్తే తెలంగాణ: పోలీసు, ఎస్సై రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులను ఈ నెల 27 నుంచి వచ్చే నెల ఐదో తేదీ వరకు వైద్య, సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలంగాణ స్టేట్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్య, ఇతర అర్హతలకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలతోపాటు జిరాక్స్ ప్రతులు వెంట తేవాల్సి ఉంటుందన్నారు. వారిలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తుంటే.. సదరు అభ్యర్థుల సర్టిఫికెట్లు తమవద్దే ఉన్నాయని ఆ కళాశాల అధికారుల నుంచి లేఖ తేవాలన్నారు. దీంతోపాటు ఈ అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులపై కళాశాల ప్రిన్సిపాల్, విద్యాసంస్థ అధినేత సంతకాలు తీసుకుని పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. మిగతా అభ్యర్థులు యథావిధిగా ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు జిరాక్స్ ప్రతులు తేవాలన్నారు. ఇలా సర్టిఫికెట్లు తేని అభ్యర్థులను తిరస్కరిస్తామని పూర్ణచందర్‌రావు తెలిపారు.

namasthetelangaana.com
నమస్తే తెలంగాణ
Thu, 23 June 2016
epaper.namasthetelangaana.com/c/1119

Full Page (http://epaper.namasthetelangaana.com/r/849842/) Facebook Tweet Email